క్లుప్తంగా

కోతుల పట్టివేత.. అడవులకు తరలింపు



బోనులో బంధించిన కోతులతో జెడ్పీటీసీ వీరప్రసాద్, సర్పంచ్ సునీత

అర్వపల్లి : అర్వపల్లిలో మంగళవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కోతులు పట్టించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్ మాట్లాడారు. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో కోతులను పట్టించి అడవులకు తరలించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునీతరామలింగయ్య, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, కార్యదర్శి మాగి నాగయ్య, డాక్టర్ కిరణ్, మామిడాల రాజలింగం, బైరబోయిన భూమయ్య పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తిరుమలగిరి : తిరుమలగిరి క్రాస్ రోడ్డులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రం గౌడ్ మాట్లాడారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత అనంత లక్ష్మయ్య, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి సురేష్, వెంకటేశ్వర్లు, రమేష్, సూర్యం, సుందర్, గిరి గౌడ్, కిష్టునాయక్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించి రైతు సంబరాలు జరపాలని కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు కూజ ఎల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటాలు రైతులు నానా అవస్థలు పడుతుంటే ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో వేడుకలు జరపడం సరికాదన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతు వేదికలతో రైతులకు ఎలాంటి లాభం లేదన్నారు. ఇటీవల నిర్వహించిన రైతు దినోత్సవంలో ఏ ఒక్క రైతు కూడా పాల్గొనలేదని, అంతా బీఆర్ఎస్ నాయకులే పాల్గొన్నారని గుర్తు చేశారు. సామాన్య ప్రజలపై విపరీతంగా విద్యుత్ బిల్లులు మోపుతూ.. విద్యుత్ వారోత్సవాలు నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు పులిగిల లింగయ్య, సందీప్, అనిల్, నాగరాజు, ఉపేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

చివ్వెంల : మండల పరిధిలోని బి.చందుపట్ల నుంచి మొగ్గయ్యగూడెం గ్రామం వరకు ప్రభుత్వం రూ.3.20 కోట్ల వ్యయంతో మంజూరు చేసిన బీటీ రోడ్డు నిర్మాణం పనులను సర్పంచ్ భుక్యా రాజ్యలక్ష్మి నాగునాయక్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 60 నుంచి 70 సంవత్సరాలుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు రోడ్డు నిర్మాణంతో తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మల్సూర్, మంజుల, ముత్తమ్మ, వెంకటేశ్వర్‌రావు, వెంకట్రావు, భీమ్లా, వెంకన్న, రాజా, వీర భద్రయ్య, నారాయణ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

భూసార పరిరక్షణపై అవగాహన ఉండాలి



కూలీలతో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఆత్మకూరు(ఎస్) : వృక్షాధారిత వ్యవసాయం, భూసార పరిరక్షణ కార్యక్రమాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని గ్రీన్ క్రాస్ సంస్థ ఇంజనీర్ నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నెమ్మికల్ ఊర చెరువులో ఉపాధి పథకంలో భాగంగా చేపడుతున్న చెరువు పూడిక తీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు అగ్రో మోడల్ ప్లాంటేషన్, పండ్ల తోటల పెంపకం, మట్టి కట్టలు, చెరువు మట్టి తోలకం పనులు, భూసార పరీక్షలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ గ్రీన్ టీ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ అనంతుల రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు తప్పని పడిగాపులు

- కొమ్మాల కేంద్రంలో లారీలు రాక నిలిచిన కొనుగోళ్లు
- 21,500 బస్తాల ధాన్యం రెండు నెలలుగా కేంద్రంలోనే..



కొమ్మాల పీఏసీఎస్ కేంద్రంలో ధాన్యం రాశులు

అర్వపల్లి : ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రంలో విక్రయించేందుకు అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. ఓ వైపు తూకం వేయక, మరోవైపు కాంటాలైన బస్తాలను రైస్‌మిల్లుకు తరలించడానికి లారీలు రాక తిప్పలు తప్పడం లేదు. యాసంగి సీజన్‌కు గాను మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మడు పోక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ కేంద్రంలో సుమారు రెండు నెలల నుంచి రైతులు పోసిన ధాన్యం కొనుగోలు చేయడం లేదు. లారీలు రాక కొనుగోళ్లు నిలిచి పోవడంతో ధాన్యం రాశుల వద్ద అన్నదాతలు రేయింబవళ్లు కాపలాకాస్తున్నారు.

సుమారు 21,500బస్తాల ధాన్యం..

కొమ్మాల గ్రామంలోని పీఏసీఎస్ కేంద్రంలో సుమారు 20 వేల బస్తాల ధాన్యం రాశులు సుమారు రెండు నెలల నుంచి కొనుగోలు జరగక కేంద్రంలోనే ఉంటున్నాయి. ఈ ధాన్యానికి తోడు కాంటాలైన 1500 బస్తాల ధాన్యం లారీలు రాక ఎగుమతి కావడం లేదు. ఇప్పటి వరకు ఈ కేంద్రంలో సుమారు 40 వేల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇప్పటికే వడగళ్లు, అకాల వర్షాలతో నాలుగైదు సార్లు ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేంద్రాల్లో ఉన్న తమ ధాన్యం పరిస్థితి ఏంటని అన్నదాతలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కేంద్రంలో ఉన్న ధాన్యం రాశులకు వెంటనే కాంటాలు వేయాలని, ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేసి తమను ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నెల రోజుల నుంచి కేంద్రంలోనే ఉంటున్నా



నేను పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి గ్రామంలోని పీఏసీఎస్ కేంద్రంలో నెల రోజులుగా పడిగాపులు కాస్తున్నా. నాకు 150 బస్తాల ధాన్యం కాగా కేంద్రంలో అమ్మడానికి పోసి ఉంచాను. కొనుగోలు జరగక, ధాన్యం అమ్మలేక ఇబ్బంది పడుతున్నా.

\- పాలబిందెల వీరేష్, కొమ్మాల

300 బస్తాల ధాన్యం కేంద్రంలో పోసి ఉంచా



కొమ్మాలలోని పీఏసీఎస్ కేంద్రంలో 300 బస్తాల ధాన్యాన్ని నెల పదిహేను రోజుల నుంచి అమ్మడానికి పోసి ఉంచాను. లారీలు రాక కాంటాలైన ధాన్యం బస్తాలు మిల్లుకు ఎగుమతి కాకపోతుండటంతో కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. కేంద్రంలోని ధాన్యం ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ పాడవుతుంది.

\- కుంట్ల మల్లారెడ్డి, రైతు

మాతృభాషపై మమకారం వీడొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట : మాతృభాషపై మమకారం వీడొద్దని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ 20 వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చేతి రాతలు తల రాతను మారుస్తాయన్నారు. అక్షర మాలను వల్లే వేసుకునేందుకే చూచి రాతలని ఆయన పేర్కొన్నారు. చేతి రాతలు పిల్లల ఉన్నతికి దోహదపడుతాయని తెలిపారు. అటువంటి అకాడమీ స్థాపించి 20 ఏళ్లుగా నడిపిస్తున్న యజమాని మణిబాబును మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రశంసించారు.

బీఆర్ఎస్ మాటల ప్రభుత్వం.. చేతల ప్రభుత్వం కాదు



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

చివ్వెంల : బీఆర్ఎస్ మాటల ప్రభుత్వం తప్పా చేతల ప్రభుత్వం కాదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం రాత్రి లక్ష్మణ్‌నాయక్ తండాకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫసల్ బీమా పథకం రాష్ట్రంలో అమలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంట నష్టం జరిగితే పదివేల రూపాయలు ఇస్తామన్న సీఎం ఇంతవరకు ఇవ్వలేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకొని నష్టపోయారని తెలిపారు. రైతు ఉత్సవాల్లో రైతులు ఎవరూ పాల్గొనడం లేదని, బీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రమే పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పేరాల లక్ష్మణ్‌రావు, ధరావతు శ్రీనివాస్ నాయక్, కొణతం అప్పిరెడ్డి, జంపాల వెంకటేశ్వర్లు, బిట్టు నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష జన హారతిని విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్

అర్వపల్లి : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు సాగునీటి దినోత్సవం సందర్భంగా జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా ఎస్సారెస్పీ 71డీబీఎం కాలువ వెంట నిర్వహించే కాళేశ్వరం జలాలకు లక్ష జనహారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ కోరారు. కుంచమర్తిలో మంగళవారం రైతులతో సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నాగేందర్, సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, దుబ్బాక ఎల్లంరాజు, వీఓఏ సుజాత, ఏఎన్ఎం నాగరాణి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గోదావరి జలాలకు హారతులివ్వాలి..

అర్వపల్లిలోని సీతారాంపురం సమీపాన ఉన్న 71డీబీఎం కాలువ వద్ద బుధవారం జరిగే లక్ష జనహారతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. మంగళవారం కాలువ వద్ద ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ గోదావరి జలాలకు హారతులిచ్చి పూజలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునీతరామలింగయ్య, ఉపసర్పంచ్ ప్రభాకర్, కనుకు శ్రీనివాస్, కడారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏడు గ్రామాల్లో కార్యక్రమాలు..

జాజిరెడ్డిగూడెం మండలంలో ఎస్సారెస్పీ 71డీబీఎం కాలువ వెంట ఉండే పర్సాయపల్లి, అర్వపల్లి, పడమటితండా, రామన్నగూడెం, వేల్పుచెర్ల, అడివెంల, తిమ్మాపురం గ్రామాల్లో బుధవారం లక్ష జన హారతి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కతురోజు ఉమేష్ మంగళవారం తెలిపారు.

ఆడపిల్లలపై వివక్ష తగదు

ఆత్మకూర్ (ఎస్) : సమాజంలో ఆడపిల్లలపై వివక్ష తగదని ఎంవీ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జె.భాస్కర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కిశోర బాలికలకు ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఆడపిల్లలపై సమాజంలో చిన్నచూపు తగ్గలేదని, ఈ విధానంలో మార్పు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మండల ఇన్‌చార్జ్ వత్సవాయి లలిత, ఆర్గనైజర్ నాయిని సైదులు, పుల్లూరి అలివేలు, జయలలిత, మాధవి, లావణ్య, సాయిసుధ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భాస్కర్

నత్తనడకన ‘డబుల్’ నిర్మాణాలు

- మూడేళ్లు గడుస్తున్నా పూర్తికాని డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులు
- తుంగతుర్తి మండల కేంద్రంలో అర్హులకు తప్పని ఎదురుచూపు



తుంగతుర్తిలో నిర్మాణంలో ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లు

తుంగతుర్తి : ఏళ్లు గడుస్తున్నా పేదోడి సొంతింటి కల, కలగానే మారుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు నత్తనడక సాగుతున్నాయి. తుంగతుర్తి మండల కేంద్రంలో 2016లో 18 డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం 2019లో ఈ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు ఇళ్ల నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు 75శాతం ఇళ్ల నిర్మాణం మాత్రమే పూర్తయ్యింది. మరో 25శాతం ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. గ్రామంలో చేపట్టిన డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణంలో ఇళ్ల చుట్టూ ప్రహరీ, బాత్‌రూం, సీసీరోడ్డు, డ్రెయినేజీల నిర్మాణం, విద్యుత్ సరఫరా వంటి పనులు చేపట్టాల్సి ఉంది. ఇవన్నీ పూర్తయ్యే సరికి మరో 6 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం లేకుండా త్వరగా పూర్తిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

త్వరగా పూర్తిచేయాలి



తుంగతుర్తి మండల కేంద్రంలో చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం తగదు. పనులు చేపట్టి మూడేళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తి కాలేదు. పనులు వేగంగా పనులు పూర్తిచేసి, అర్హులైన పేదలను గుర్తించి ఇళ్లను పంపిణీ చేయాలి.

\- కొండ రాజు, తుంగతుర్తి

అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలి



45వ వార్డులో అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్, సిబ్బంది

భానుపురి : అంగన్‌వాడీ సెంటర్లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ అన్నారు. మంగళవారం 45వ వార్డులోని అంగన్‌వాడీ సెంటర్‌లో బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నాలుగు సంవత్సరాల లోపు చిన్నారులను అంగన్‌వాడీ సెంటర్లకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకుడు గండూరి కృపాకర్, అంగన్‌వాడీ టీచర్ మల్లీశ్వరి, త్రివేణి సంగీత, సంధ్య, ఉమామహేశ్వరి, పద్మ, మనస్విని, జ్యోతి, హేమలత, కుక్కడపు భిక్షం, కళ్యాణ్, చిన్నారులు, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి : ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ పిలుపు మేరకు గడపగడపకూ ధర్మ సమాజ్ పార్టీ పరిచయ కార్యక్రమం కరపత్రాన్ని పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కొత్త బస్టాండ్ సెంటర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్ మాట్లాడారు. మూడు కోట్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల రాజ్యస్థాపనకు జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలకు ధర్మ సమాజ్ పార్టీని పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్, బాలు, విజయరామరాజు, నరేష్, సైదాబాబు, రమేష్, నాగరాజు, జమదగ్ని, సురేష్, ప్రవీణ్, సాయిరాం, అంబేద్కర్ పాల్గొన్నారు.

ఘనంగా చర్చి పునఃప్రతిష్ఠ వార్షికోత్సవం



చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి సీఎస్ఐ చర్చి పునఃప్రతిష్ఠ మొదటి వార్షికోత్సవాలను క్రైస్తవులు మంగళవారం భక్తి, శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో సంఘకాపరి జి.రత్నాకర్ పాల్గొని మాట్లాడారు. సమాజంలో మంచిని పోషించడంలో బైబిల్ ప్రాత కీలకమన్నారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు అమృతరావు, పురుషోత్తం, వినీల్‌జాయ్, కడారి సోమయ్య, జక్కుల రాజు, ముదిగొండ లాజర్, కలమ్మ, కర్నే మాణిక్యం, యాట భాస్కర్, చిలుకూరి సామేలు, లక్ష్మయ్య, వెంకన్న, ఏసోబు, వినోద్, జయమ్మ, మరియమ్మ, ధనమ్మ, ఉపేంద్ర, యాదమ్మ, గీత, పరిమళ, వసంత, సారమ్మ, మంజుల, కల్పన, స్వరూప, కవిత, శ్రీలత, అరుణ, మాధవి, క్రైస్తవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమ్మాన్ సేవింగ్స్‌తో ఆర్థిక భరోసా



అవగాహన కల్పిస్తున్న పోస్టల్ సిబ్బంది

అర్వపల్లి : మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకం మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని సూర్యాపేట ఈస్ట్ డివిజన్ పోస్టల్ ఎంఓ ఆంజనేయులు అన్నారు. మంగళవారం అర్వపల్లిలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ ఖాతాలో మహిళలు రెండేళ్ల కాలపరిమితికి కనిష్టంగా రూ.1000, గరిష్టంగా రూ.2లక్షల వరకు డిపాజిట్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఇందుకుగాను గరిష్టంగా 7.5శాతం వడ్డీ రేటు లభిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా కొందరిని ఈ పథకంలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎం దేవదాసు, పోస్టల్ సిబ్బంది నోముల మహేష్, భార్గవి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

11న వలిగొండలో ఎంఎస్‌పీ మహాసభ

కోదాడఅర్బన్ : ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈ నెల 11న వలిగొండలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభను నిర్వహించనున్నట్లు, ఈ మహాసభకు మాదిగలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న, సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ యాతాకుల రాజన్న పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వారు నాయకులతో కలిసి మహాసభ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఏపూరి రాజు మాదిగ, రాము మాదిగ, అంజయ్య మాదిగ, శ్రీనుమాదిగ, కుటుంబరావు, వెంకటి, జినకకుమార్, శ్రీనివాస్, పిచ్చయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



తిరుమలగిరిలో బడి బాటలో పాల్గొన్న మండల విద్యాధికారి శాంతయ్య



నాగారం : శాంతినగర్‌లో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



నూతనకల్ : గుండ్లసింగారంలో బడిబాట ర్యాలీలో పాల్గొన్న ఎంఈఓ రాములునాయక్

తిరుమలగిరి : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని తిరుమలగిరి మండల విద్యాధికారి ఐ.శాంతయ్య అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం తిరుమలగిరి బీసీ కాలనీలో ఇంటింటికీ తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, దుస్తులు, నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు హేమ, గంగమ్మ, అంగన్‌వాడీ టీచర్ శోభారాణి పాల్గొన్నారు.

నాగారం : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయురాలు వి.శైలజ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన గుణాత్మక విద్య అందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఖాసీం, ఉపాధ్యాయులు శ్రీరాములు, అంగన్‌వాడీ టీచర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలి

నూతనకల్ : బడి బయట ఉన్న పిల్లలను విధిగా బడిలో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించాలని మండల విద్యాధికారి రాములు నాయక్ కోరారు. మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా గుండ్లసింగారం గ్రామంలో నిర్వహించిన బడిబాటలో పాల్గొని మాట్లాడారు. బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడానికి తల్లిదండ్రులు, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వీరాంజనేయులు, సీఆర్పీలు జానకిరాములు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు కొండగడ్పుల యాకయ్య అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలు, మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిక్రిష్ణ, సహదేవ్, రాజయ్య, సరిత, కృష్ణవేణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : బడిఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ మంగళవారం తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు కొమ్మాల, కోడూరు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చెంచెల మురళీకృష్ణ, కొండ వెంకన్న, లొడంగి సైదులు, ఊర సంపత్‌కుమార్, గ్రామస్తులు బిక్కి రమేష్, చెంచెల సింహయ్య, నర్సయ్య, ఆనంద్, తండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో కార్పొరేట్ స్థాయి విద్య

పెన్‌పహాడ్ : సర్కారు బడుల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని హెచ్ఎం జక్కి ఆంధ్రయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మన ఊరు-మనబడితో పాఠశాలల రూపురేఖలు మారాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను సర్కారు బడుల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల రాజశేఖర్, శీలం రాములు, సరిత పాల్గొన్నారు.



తుంగతుర్తిలో..



కోడూరులో..



పెన్‌పహాడ్ : చీదెళ్లలో..

సంక్షేమ పథకాల పితామహుడు కేసీఆర్

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : సంక్షేమ పథకాల పితామహుడు సీఎం కేసీఆర్ అని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం కోదాడలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మోతె మండలానికి చెందిన అంకిరెడ్డి శ్రీనివాస్, గోగుల వెంకన్నలతో పాటు పలువురిని పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తుమ్మలపల్లి భాస్కర్‌రావు, వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలి

కోదాడఅర్బన్ : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అందజేసే రుణాలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఆవుల రామారావు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కోదాడ పీఏసీఎస్ కార్యాలయంలో రైతులకు గేదెలు, గొర్రెల కొనుగోలుకు రాయితీపై దీర్ఘకాలిక రుణాలు రూ.52 లక్షలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల పట్ల ప్రేమతో పీఏసీఎస్‌లు అడిగిన వెంటనే కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కోదాడ పీఏసీఎస్ పరిధిలో రైతులకు సబ్సిడీపై పంపిణీ చేసేందుకు జీలుగ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్ గుండపనేని ప్రభాకర్‌రావు, ఆడిటర్ ఆఫీసర్ రవి, సీఈఓ మంద వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలు, సింధూరంతో అభిషేకాలు చేశారు. అనంతరం స్వామివారికి ఆకుపూజ, పుష్పాలంకరణ నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, దాతల సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో జూకూరి అంజయ్య, తిరపతయ్య, దేవరశెట్టి హనుమంతరావు, వెంపటి నర్సింహారావు, శశికుమారి, వంగవీటి రాజ్యలక్ష్మి, వీరేపల్లి రామారావు, ఓరుగంటి కిట్టు పాల్గొన్నారు.